ప్రజాశక్తి
బుధవారం 25 జనవరి 2023
5
శ్రీకాకుళం



క్రీడలతో పేరు ప్రఖ్యాతలు : జెసి

శ్రీకాకుళం అర్బన్: క్రీడల్లో రాణించి జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ ఆకాంక్షించారు. నగరంలోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో సిఎం కప్ జిల్లాస్థాయి టోర్నమెంట్ కమ్ సెలక్షన్లను మంగళవారం నిర్వహించారు. కబడ్డీ, బాస్కెట్‌బాల్, బాక్సింగ్, హ్యాండ్‌బాల్, ఫుట్‌బాల్, టెన్నిస్, టేబుల్ టెన్నిస్, వెయిట్ లిఫ్టింగ్, హాకీ, బ్యాడ్మింటన్ విభాగాల్లో నిర్వహించిన పోటీలకు జిల్లా నలుమూలల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ టోర్నమెంట్‌లో ఎంపికైన క్రీడాకారులను రాష్ట్రస్థాయి సిఎం కప్ టోర్నమెంట్‌కు పంపించనున్నట్లు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ చీఫ్ కోచ్ ఎం.మాధురీలత తెలిపారు. అనంతరం పోటీల్లో విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి పి.సుందరరావు, బి.వి ప్రసాదరావు, వెంకట్ ఉజ్వల్, పిఇటిల అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఎం.వి రమణ తదితరులు పాల్గొన్నారు.

ఆఫ్‌షోర్ పూర్తయ్యేదెన్నడో..?

ఆఫ్‌షోర్ పూర్తి చేసి నీళ్లు ఇస్తామంటూ 15 ఏళ్లుగా రైతులను ఊరించడమే తప్ప వాటిని పూర్తి చేయడంలో పాలకులు చిత్తశుద్ధి కనబరచడం లేదు. 2007లో వైఎస్ హయాంలో ప్రారంభమైన పనులు నేటికీ కొలిక్కి రాలేదు. టిడిపి ప్రభుత్వం తన ఐదేళ్ల పాలనలోనూ పనులను పూర్తి చేయలేకపోయింది. 2014-19 మధ్య కాలంలో 38 శాతం మాత్రమే పనులు జరిగాయి. వైసిపి అధికారంలోకి వచ్చిన మూడేళ్ల కాలంలో ఒక్క శాతం పని కూడా కాలేదు. పనుల ఒప్పందాన్ని రద్దు చేసిన ప్రభుత్వం, మిగిలిన పనుల కోసం సవరించిన అంచనాలతో పంపిన ప్రతిపాదనలను గతేడాది సెప్టెంబరు లోనే ఆమోదించినా నేటికీ టెండర్లు ఖరారు కాలేదు. దీంతో రిజర్వాయర్ పనులు ఎప్పుడు పూర్తవుతాయో తెలియని పరిస్థితి నెలకొంది.

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి



- నీళ్లు ఇస్తామంటూ 15 ఏళ్లుగా ఊరింపు
- 38 శాతమే పనులు పూర్తి
- మూడున్నరేళ్లుగా నిలిచిపోయిన వైనం
- టెండర్ల దశలోనే మిగిలిన పనులు

టెక్కలి, నందిగాం, పలాస, మెళియాపుట్టి మండలాల్లోని 24,600 ఎకరాలకు సాగునీరందించే లక్ష్యంతో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం 2007లో ఆఫ్‌షోర్ రిజర్వాయరు ప్రాజెక్టును ప్రారంభించింది. హైదరాబాద్‌కు చెందిన ఎస్‌విఇసి-ఇందు సంస్థతో రూ.123.25 కోట్లతో ఫిబ్రవరి 18, 2007లో ఒప్పందం కుదిరింది. ఒప్పందం ప్రకారం 2008 జనవరి నాటికి పనులు పూర్తి కావాల్సి ఉంది. భూసేకరణ పనులు సకాలంలో కాకపోవడం, ప్రభుత్వం పెద్దగా దృష్టిసారించకపోవడంతో 2014 వరకు పనులు ప్రారంభం కాలేదు. 2014లో అధికారంలోకి వచ్చిన టిడిపి ప్రభుత్వం, రిజర్వాయరు పనులను మళ్లీ అదే సంస్థకు అప్పగించింది. ప్రాజెక్టు అంచనా వ్యయాన్ని సవరించి రూ.466.28 కోట్లకు పెంచింది. ప్రాజెక్టు పనుల పూర్తికి జులై 7, 2019 వరకు గడువు ఇచ్చింది. టిడిపి ప్రభుత్వం అధికారం కోల్పోయిన నాటికి 38 శాతం పనులు మాత్రమే పూర్తయ్యాయి. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత పాత నిర్మాణ సంస్థతో ఒప్పందాన్ని రద్దు చేసుకుంది. మిగిలిన పనులకు సంబంధించి కొత్త రేట్లతో రూ.850 కోట్ల అంచనా వ్యయంతో గతేడాది సెప్టెంబరులోనే అధికారులు ప్రతిపాదనలు పంపారు.

నిర్మాణ పనులు జరిగింది 38శాతమే

రిజర్వాయర్ పనులు ప్రస్తుతం 38 శాతం మేర జరిగాయి. మట్టి పనులు 83,31,000 క్యూబిక్ మీటర్ల పని చేపట్టాల్సి ఉండగా 42,36,527 క్యూబిక్ మీటర్ల పని పూర్తయింది. ఇంకా 40,94,473 క్యూబిక్ మీటర్ల పని మిగిలి ఉంది. కాంక్రీట్ పనులు 1,31,544 క్యూబిక్ మీటర్ల పని చేపట్టాల్సి ఉండగా, ఇప్పటివరకు 2,457 క్యూబిక్ మీటర్ల పని పూర్తయింది. మరో 1,29,087 క్యూబిక్ మీటర్ల పని పెండింగ్‌లో ఉంది. మరోవైపు భూసేకరణ కూడా పెండింగ్‌లో ఉంది. రిజర్వాయరు కోసం 2,435.72 ఎకరాలు కావాల్సి ఉండగా, ఇప్పటివరకు 2,338.74 ఎకరాలను సేకరించారు. ఇంకా 96.98 ఎకరాలు సేకరించాల్సి ఉంది.

పనులు 38 శాతం... ఖర్చు 71.73 శాతం

రిజర్వాయర్ పనులు ఇప్పటివరకు 38 శాతం మాత్రమే పూర్తయ్యాయి. ఖర్చుల విషయంలో మాత్రం గత టిడిపి ప్రభుత్వం ఎక్కడా తగ్గలేదు. రిజర్వాయర్ నిర్మాణ అంచనా వ్యయాన్ని రూ.123.25 కోట్ల నుంచి రూ.466.28 కోట్లకు పెంచిన విషయం తెలిసిందే. అందులో రూ.314.16 కోట్లను వెచ్చించి. అంటే 71.73 శాతం మేర ఖర్చు చేసింది.

ఖరారు కాని టెండర్లు

వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత పనుల పురోగతిపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ సంబంధిత నిర్మాణ సంస్థ కాంట్రాక్టును రద్దు చేసింది. పనులను వేరే నిర్మాణ సంస్థకు అప్పగించాలని యోచిస్తున్నట్లు తెలిసింది. దీంతో ప్రారంభంలో ప్రాజెక్టుకు నిర్ణయించిన అంచనా వ్యయాన్ని సవరించి రూ.852,45 కోట్లతో కొత్త స్టాండర్డ్ షెడ్యూల్ రేట్స్ (ఎస్ఎస్ఆర్)తో పంపిన ప్రతిపాదనలకు ప్రభుత్వం గతేడాది సెప్టెంబరులోనే పరిపాలనా అనుమతులు జారీ చేసింది. ఇప్పటికీ టెండర్లు పిలవకపోవడంతో ఎప్పుడు పనులు మొదలవుతాయో తెలియని పరిస్థితి నెలకొంది.

పెరిగిన ఆర్ అండ్ ఆర్ ఖర్చు

ఆఫ్‌షోర్ రిజర్వాయర్ పనులు 2007లో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రూ.123.25 కోట్లతో ప్రారంభమయ్యాయి. 2014 అధికారంలోకి వచ్చిన టిడిపి ప్రభుత్వం అంచనా వ్యయాన్ని అమాంతం రూ.466.28 కోట్లకు పెంచింది. అందులో రూ.314.16 కోట్లను ఖర్చు చేసింది. ఇప్పుడు తాజాగా ప్రాజెక్టు అంచనా వ్యయాన్ని రూ.123.25 కోట్ల నుంచి రూ.855 కోట్లకు చేరింది. ఇప్పటివరకు రూ.314.57 కోట్లను ఖర్చు చేయడంతో మరో రూ.508.57 కోట్లను కేటాయించాల్సి ఉంది.

ఆఫ్‌షోర్ పూర్తికి ప్రాధాన్యం



ఆఫ్‌షోర్ రిజర్వాయర్ పనులను పూర్తి చేయడంపై ప్రభుత్వం దృష్టిసారించింది. ఆఫ్‌షోర్‌ను ప్రాధాన్యత ప్రాజెక్టుల జాబితాలో చేర్చి నిధుల కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వం కొత్త ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. కొత్తగా టెండర్లను పిలిచి మిగిలిన పనులను పూర్తి చేస్తాం.


- దోల తిరుమలరావు, ఎస్ఇ, జలవనరులశాఖ

ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు

- డ్రైవర్లు విధిగా కంటి పరీక్షలు చేయించుకోవాలి
- రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలి
- కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలని కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్, ఎస్పీ జి.ఆర్ రాధిక అధ్యక్షతన జిల్లా రహదారి భద్రతా కమిటీ సమావేశాన్ని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎచ్చెర్లలోని శివానీ కళాశాల నుంచి శ్రీకాకుళం వరకు జాతీయ రహదారిపై ప్రధాన కూడళ్లలో సూచిక బోర్డులు ఎందుకు ఏర్పాటు చేయలేదని జాతీయ రహదారుల డిప్యూటీ మేనేజర్ సతీష్‌ను ప్రశ్నించారు. గత సమావేశంలో నిర్ణయించిన పనులు చేపట్టకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రహదారులపై ప్రమాదాలు సంభవించకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలన్నారు. ఎక్కువ ప్రమాదాలు సంభవించే చోట స్పీడ్ బ్రేకర్లు, సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రమాదాలు సంభవించిన వెంటనే గాయపడిన వారిని రక్షించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. రహదారులపై బ్రేక్‌డౌన్ అయిన వాహనాలను పెట్రోలింగ్ చేసే అధికారులు ఎప్పటికప్పుడు తొలగించాలన్నారు. పాఠశాలల బస్సులు తనిఖీలు చేయాలని, వాటికి తలుపులు తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మలుపుల వద్ద ప్రమాద హెచ్చరికలు సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. వాహనాల డ్రైవర్లు విధిగా కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. రహదారి భద్రతా నియమాలు, నిబంధనలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం, హెల్మెట్ ధరించకపోవడం, కార్లలో సీటు బెల్టు పెట్టుకోకపోవడంతో పాటు రహదారి నిబంధనలను పాటించకపోవడం వల్ల ప్రమాదాలు సంభవిస్తున్నాయని తెలిపారు.



రక్తదానం చేస్తున్న ఎస్పీ రాధిక

ఎస్పీ జి.ఆర్ రాధిక మాట్లాడుతూ రహదారి భద్రతలో భాగంగా ఎస్ఐలు సర్పంచ్‌లతో మాట్లాడి డిసెంబరు 6 నుంచి ఈనెల 24వ తేదీ వరకు 177 స్పీడ్ బ్రేకర్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారని వివరించారు. శ్రీకాకుళంలో 55 బ్లాక్ స్పాట్స్ ఉన్నాయని తెలిపారు. మితిమీరిన వేగంతోనే ప్రమాదాలు సంభవిస్తున్నాయమన్నారు. ట్రాఫిక్ నియమాలు పాటించేలా ప్రజలందరికీ వీడియోలు, షార్ట్ ఫిల్మ్ ద్వారా పోలీసులు అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయడం ద్వారా రహదారి ప్రమాదాలను నియంత్రించి జిల్లాను ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం రక్త పరీక్షలు, రక్తదాన కార్యక్రమం నిర్వహించగా, ఎస్పీ రాధిక రక్తదానం చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉప రవాణా అధికారి సిహెచ్.శ్రీదేవి, డిఎస్పీ మహేంద్ర, పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం విఫలం

- త్వరలో ట్రాక్టర్లతో నిరసన
- టిడిపి జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్



సమావేశంలో మాట్లాడుతున్న రవికుమార్

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

రైతులు పండించిన ధాన్యం కొనుగోలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్ విమర్శించారు. నగరంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో పార్టీ కార్యవర్గం, అనుబంధ విభాగాల నాయకులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం విక్రయించేందుకు రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారికి మద్దతుగా, ప్రభుత్వ వైఫల్యానికి నిరసనగా ధాన్యం బస్తాల ట్రాక్టర్లతో త్వరలో పెద్దఎత్తున నిరసన కార్యక్రమం చేపడతామని చెప్పారు. వచ్చే ఏడు నెలల పాటు ప్రజల మధ్య ఉండే విధంగా అన్ని అనుబంధ విభాగాలు కార్యాచరణను రూపొందించుకోవాలని సూచించారు. అందుకు సంబంధించిన ప్రణాళికను ఫిబ్రవరి 15వ తేదీ నాటికి జిల్లా కార్యాలయానికి అందజేయాలన్నారు. జిల్లాలోని ప్రధాన సమస్యలపై అనుబంధ విభాగాలు, సాధికారత కమిటీలు స్పందించి కార్యక్రమాలను రూపొందించాలన్నారు. వీటిని పర్యవేక్షించేందుకు పార్టీ జిల్లా కార్యాలయం నుంచి ప్రతినిధిని నియమిస్తామన్నారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం, ప్రజలను అనేక ఇబ్బందులకు గురిచేస్తోందని విమర్శించారు. మళ్లీ ప్రజలను మభ్యపెట్టేందుకు అనేక రకాలుగా కుట్రలు చేస్తూ తిరిగి అధికారంలోకి వచ్చేందుకు ప్రయత్నిస్తోందన్నారు.

ప్రజా వంచనకు పాల్పడిన వైసిపిని గద్దె దించాల్సిన అవసరం ఉందన్నారు. అందులో భాగంగా ప్రజల కష్టాలను తెలుసుకునేందుకు, వారికి భరోసానిచ్చేందుకు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపడుతున్న యువగళం పాదయాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పాదయాత్రకు పెద్దసంఖ్యలో యువత తరలివచ్చేలా కృషి చేయాలన్నారు. రెండో విడత ఓటరు జాబితా వెరిఫికేషన్‌ను త్వరగా పూర్తి చేయాలన్నారు. సమావేశంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పీరుకట్ల విఠల్, ఉపాధ్యక్షులు పి.ఎం.జె బాబు, చిట్టి మోహన్, వెంకన్న యాదవ్, కమిటీ సభ్యులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, సాధికార కమిటీ అధ్యక్షులు పాల్గొన్నారు.



శ్రీకాకుళం: ఆందోళన చేస్తున్న అంగన్వాడీలు



ఇచ్ఛాపురం: ధర్నా చేస్తున్న అంగన్వాడీలు

అంగన్వాడీలకు ముఖ హాజరు వద్దు

- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు
- ఫిబ్రవరి 6న కలెక్టరేట్ వద్ద ధర్నా

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు ఫేస్ యాప్ ద్వారా హాజరును రద్దు చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు డిమాండ్ చేశారు. అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి గ్రాట్యుటీ ఇవ్వాలని, అంగన్వాడీ కేంద్రాలకు మౌలిక వసతులు కల్పించాలని తదితర సమస్యల పరిష్కారం కోరుతూ ఏపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యాన ఐసిడిఎస్ శ్రీకాకుళం ప్రాజెక్టు కార్యాలయం ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలకు ప్రభుత్వం ఇచ్చిన ఫోన్లు పనిచేయడం లేదని చెప్పారు. గ్రామాల్లో నెట్ సౌకర్యం లేక ఇబ్బందులు పడుతుంటే, ఫేస్ యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలని అధికారులు ఒత్తిడి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక వసతుల్లేవని, కొన్నిచోట్ల విద్యుత్ సౌకర్యం కూడా లేదన్నారు. విద్యుత్ సౌకర్యం ఉన్న భవనాలకు ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడం వల్ల అప్పులు చేయాల్సిన దుస్థితి నెలకొంటోందన్నారు.

టిఎ, డిఎలు ఐదేళ్లుగా ప్రభుత్వం చెల్లించడం లేదని, సంపూర్ణ పోషణ అమలుకు కొన్ని ప్రాజెక్టుల్లో ఆరు నెలలుగా బిల్లులు చెల్లించలేదని చెప్పారు. కార్యకర్తలు అప్పులు చేసి లబ్ధిదారులకు ఆహారం వండి పెడుతున్నారని తెలిపారు. రకరకాల యాప్‌లు తీసుకొచ్చి పనిభారం పెంచిన ప్రభుత్వం, కనీస వేతనాలు చెల్లించడం లేదన్నారు. అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేసేందుకు నిధులు పెంచి, అంగన్వాడీలకు ఉద్యోగభద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామ సచివాలయాల పర్యవేక్షణ చేయాలని, ఫుడ్ కమిషనర్, ఎంఎస్‌కె, తహశీల్దార్, ఎంపిడిఒ, రాజకీయ నాయకులు ఇలా అనేక మంది విజిట్ల పేరుతో అంగన్వాడీలను అవమానిస్తూ వేధింపులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒత్తిడిని తట్టుకోలేక ఉద్యోగాలను వదిలి వెళ్లిపోయే పరిస్థితి వస్తోందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అంగన్వాడీలపై పనిభారం తగ్గించాలని, వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. సూపర్‌వైజర్ పోస్టులకు వయోపరిమితిని తొలగించి ఉద్యోగోన్నతులు కల్పించాలన్నారు. హెల్పర్ల ఉద్యోగోన్నతులకు వయోపరిమితి 50 ఏళ్లకు పెంచాలని, ప్రమోషన్లలో రాజకీయ జోక్యాన్ని అరికట్టాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం ఫిబ్రవరి ఆరో తేదీన కలెక్టరేట్ వద్ద ధర్నా చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ధర్నా అనంతరం ప్రాజెక్టు అధికారికి వినతిపత్రం అందజేశారు. ధర్నాలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి కె.కళ్యాణి, శ్రీకాకుళం ప్రాజెక్టు యూనియన్ నాయకులు పి.రాజేశ్వరి, సంధ్యారాణి, పద్మజ, లక్ష్మి, వై.అప్పలనరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం: ఐసిడిఎస్ కార్యాలయం వద్ద అంగన్వాడీ కార్యకర్తలు మంగళవారం ధర్నా చేపట్టారు. సిఐటియు నాయకులు లక్ష్మీనారాయణ, అంగన్వాడీ వర్కర్స్‌అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ ఇవ్వాలని, ఫేస్ యాప్ రద్దు చేయాలని, వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ, మెస్ ఛార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. 2017 నుంచి పెండింగ్‌లో ఉన్న బిల్లులు వెంటనే చెల్లించాలని, సూపర్‌వైజర్ పోస్టులకు వయో పరిమితిని తొలగించాలని అన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ పాల్గొన్నారు.

27న పిసిసి అధ్యక్షుని పర్యటన

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు ఈనెల 27న జిల్లాలో పర్యటించనున్నారని పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ రాకేష్ రెడ్డి తెలిపారు. ఆయన పర్యటనకు సంబంధించిన పోస్టర్‌ను నగరంలోని ఇందిరా విజ్ఞాన్ భవన్‌లో మంగళవారం ఆవిష్కరించారు. అనంతరం డిసిసి అధ్యక్షులు బొడ్డేపల్లి సత్యవతి అధ్యక్షతన నిర్వహించిన పార్టీ సమావేశంలో మాట్లాడారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో పాదయాత్ర జమ్మూ కాశ్మీర్‌లో ముగింపు కార్యక్రమాన్ని పురస్కరించుకుని 27న జిల్లా కేంద్రంలో చేపట్టే ర్యాలీలో ఆయన పాల్గొంటారని తెలిపారు. ఈ ర్యాలీ ఏడు రోడ్ల జంక్షన్ నుంచి ఇందిరా విజ్ఞాన్ భవన్ వరకు సాగుతుందన్నారు. దేశంలో రాహుల్ గాంధీ నాయకత్వాన్ని బలపరుస్తూ రాష్ట్రంలో ప్రతి ఇంటికీ కాంగ్రెస్ పార్టీ విధానాలు... బిజెపి, వైసిపి ప్రభుత్వ నిరంకుశ పాలనపై ప్రతి ఇంటికీ కాంగ్రెస్ కార్యక్రమాన్ని ఈనెల 26 నుంచి మార్చి 26 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. పార్టీ శ్రేణులు కార్యక్రమంలో భాగస్వామ్యమై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు సనపల అన్నాజీరావు, డి.గోవింద మల్లిబాబు, చింతాడ దిలీప్ కుమార్, అంబటి కృష్ణారావు, కొత్తకోట సింహాద్రి నాయుడు, కొత్తకోట లక్ష్మి, నాగభూషణరావు తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న రాకేష్‌రెడ్డి

కూతలు ఎక్కువ... హాల్ట్ తక్కువ

ఇటీ జి.సిగడాం రైల్వేస్టేషన్ దుస్థితి

(6లో)

బస్సుయాత్ర పోస్టర్ ఆవిష్కరణ

క్రీడలతో మానసిక ఉల్లాసం



మాట్లాడుతున్న ఎంపీ రామ్మోహన్‌నాయుడు

ఎంపీ రామ్మోహన్‌నాయుడు

ప్రజాశక్తి - కవిటి

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని ఎంపీ రామ్మోహన్‌నాయుడు అన్నారు. బెజ్జిపుట్టుగ గ్రామంలో శ్రీ చక్రధర యువజన సంఘం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలను వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్, పచ్చదనం సుందరీకరణ కార్పొరేషన్ చైర్మన్ నర్తు రామారావు, ఎంపిపి ప్రతినిధి కడియాల ప్రకాష్ మంగళవారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల యువకుల్లో విశేషమైన ప్రతిభ దాగివుందని, ఇటువంటి పోటీల ద్వారా అది వెలుగులోకి వస్తుందని అన్నారు. ఎమ్మెల్యే అశోక్ మాట్లాడుతూ కవిటి మండలం నుంచి ఎంతోమంది వాలీబాల్ క్రీడాకారులు జాతీయ స్థాయిలో ప్రాతినిధ్యం వహించారని అన్నారు. పచ్చదనం సుందరీకరణ కార్పొరేషన్ చైర్మన్ రామారావు, ఎంపిపి ప్రతినిధి కడియాల ప్రకాష్, సర్పంచ్ ఎస్పి నారాయణ స్వామి మాట్లాడుతూ క్రీడా పోటీలతో స్నేహపూర్వక సంబంధాలు ఏర్పడతాయని అన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి కర్రి గోపయ్య, యువజన సంఘ అధ్యక్షుడు పొందల మురళి, జెడ్‌పిటిసి మాజీ సభ్యుడు పొందల కృష్ణారావు, విఆర్ఒ వజ్జ గిరిబాబు, జెడ్‌పిటిసి మాజీ సభ్యులు బెందాళం రమేష్, సంతోష్ పట్నాయక్, ఎల్.శ్రీను, గ్రామ పెద్దలు గొండ్యాల రామ్మూర్తి, బార్ల జగన్నాథం, బొడ్డ మోహనరావు, పొందల కృష్ణారావు, పొందల నారాయణమూర్తి, పొందల జానకి రామయ్య, ఎస్పి ప్రవీణ్, లండ రాఘవులు, దుడిష్టి, తదితరులు పాల్గొన్నారు.

బాలికా విద్యతోనే మార్పు

- గర్భస్థ శిశులింగ నిర్ధారణ పరీక్షలు నేరం
- న్యాయసేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి ఆర్.సన్యాసినాయుడు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

బాలికల విద్యతోనే సమాజంలో మార్పునకు నాంది పలకవచ్చని న్యాయసేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఆర్.సన్యాసినాయుడు అభిప్రాయపడ్డారు. జిల్లాలోని ప్రతి ఆడ బిడ్డ విద్యను అభ్యసించేలా అంగన్వాడీ, ఆశా వర్కర్లు కృషి చేయాలని ఆరోగ్య సిబ్బందికి పిలుపునిచ్చారు. జాతీయ బాలికల దినోత్సవాన్ని జిల్లా వైద్యారోగ్యశాఖ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఆడ, మగ ఇద్దరూ సమానమేనని, ఇందుకోసం ప్రభుత్వాలు అనేక చట్టాలు అమలు చేస్తున్నాయని చెప్పారు. ఆడపిల్లలు విద్యను అభ్యసించాలనే ఉద్దేశంతో నిర్బంధ విద్య చట్టాన్ని ప్రభుత్వం తీసుకొచ్చిందని తెలిపారు. ఆస్తిలో సమాన హక్కు, వరకట్న, లైంగిక వేధింపుల చట్టం, గృహ హింస నిరోధక చట్టంపై అవగాహన పెంచుకోవాలన్నారు. బాల్య వివాహాలు, భ్రూణహత్యల నివారణకు కృషి చేయాలని కోరారు. గర్భస్థ శిశు లింగ నిర్ధారణ పరీక్షలు నేరమన్నారు. బాలికలపై వివక్ష లేకుండా సమాజంలో చైతన్యం తీసుకురావాలన్నారు. విశ్రాంత జడ్జి పి.జగన్నాథరావు మాట్లాడుతూ ప్రతి ఆడపిల్ల విద్యను అభ్యసించడం ద్వారానే మార్పు వస్తుందన్నారు. ఇన్‌ఛార్జి జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి ఎన్.అనురాధ మాట్లాడుతూ సమాజంలో నేటికీ బాలికలపై వివక్ష కొనసాగుతోందని, దాన్ని విడనాడాలని పిలుపునిచ్చారు. గర్భస్థ శిశు లింగ నిర్ధారణ పరీక్షలను కొందరు ఒడిశా రాష్ట్రానికి వెళ్లి చేయించుకుంటున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. గృహహింసకు గురయ్యే మహిళలు 1093 టోల్ ఫ్రీ నంబరును వినియోగించుకోవాలని కోరారు. సమావేశంలో జిల్లా ఆస్పత్రుల సమన్వయ అధికారి జె.భాస్కరరావు, మంత్రి వెంకటస్వామి, ఉప జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి లక్ష్మీతులసి, జిల్లా మలేరియా అధికారి పి.వి సత్యనారాయణ, వెంకటలక్ష్మి, శిరీష, కిరణ్మయి, జిల్లా మాస్ మీడియా అధికారి పైడి వెంకటరమణ, ఎన్ఎంలు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సన్యాసినాయుడు

IN THE HONOURABLE COURT OF THE JUNIOR CIVIL JUDGE AT AMADALAVALASA.
O.S. 138/2021

Between:
Bora Dharmarao ...Plaintiff.

And:
Baratam Ramesh ...Defendant.

To.
Baratam Ramesh, S/o Suryanarayana, Bochavari Street,Gudem Village, Srikakulam Mandalam and District.

NOTICE

Please take notice that the above suit filed by the plaintiff against you for specific performance of agreement of sale, which stands posted to **06-03-2023** for your appearance and notice to you. So you pleased attend on the said date at about **10-30 A.M.** before the above court by personally or through your agent, otherwise the matter will be decided in your absence.

CHIGURUPALLI RAMA MOHAN,
Advocate,
Dhavala Colony,
Srikakulam
Cell: 9440116221

ప్రజాశక్తి
www.prajasakti.com



ప్రతిజ్ఞ చేస్తున్న సబ్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి

హెల్మెట్ లేకుంటే జరిమానా

సబ్ కలెక్టర్ రాహుల్‌కుమార్ రెడ్డి

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనం నడిపిన వారికి జరిమానా విధించాలని టెక్కలి సబ్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్ రెడ్డి పోలీసుశాఖకు సూచించారు. రోడ్డు భద్రతా పక్షోత్సవాల్లో భాగంగా మంగళవారం సాయంత్రం ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలోఅవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గత ఏడాది దేశ వ్యాప్తంగా 41432 రోడ్డు ప్రమాదాలు జరగగా అందులో 1.53 లక్షల మంది మృతిచెందారని అన్నారు. సాంకేతిక కారణాల కంటే మానవ తప్పిదాల వల్లే అధిక శాతం ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ డి.సంజీవరావు మాట్లాడుతూ భద్రతా పక్షోత్సవాల ఆవశ్యకతను వివరించి. విద్యార్థులు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఎస్ఐ ఎల్.రామకృష్ణ మాట్లాడుతూ ఇటీవల నౌపడా ఆర్ఎస్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం గురించి మాట్లాడుతూ మానవతా కోణంను వివరించారు. బొప్పాయిపురం, అక్కవరం, ఆదిఆంధ్రావీధి వద్ద నిబంధనలకు విరుద్ధంగా రోడ్డు దాటే పరిస్థితుల్లో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రొఫెసర్ వి.వి. నాగేశ్వరరావు మాట్లాడుతూ కళాశాల డ్రైవర్లు అతివేగంగా బస్సులను నడపరాదని, ముఖ్యంగా మన బస్సులను మనమే అధిగమించేందుకు ప్రయత్నించడం వంటివి చేయకూడదని, కళాశాల ఆవరణలో పరిశుభ్రత పాటించాలన్నారు. అనంతరం సబ్ కలెక్టర్‌ను సన్మానించారు. కార్యక్రమంలో డాక్టర్ విష్ణుమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

సోంపేటలో బైక్ ర్యాలీ

సోంపేట: రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా మంగళవారం ఇచ్ఛాపురం ఎంవిఐ హరిప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు బైక్ ర్యాలీ నిర్వహించి, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హరి ప్రసాద్ మాట్లాడుతూ వాహన చోదకులు తప్పనిసరిగా రోడ్డు నిబంధనలను పాటించాలన్నారు. వాహనాలు నడిపేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో బారువ, కవిటి ఎస్ఐలు సత్యనారాయణ, రాము, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కమిషనర్ రమేష్

ఫ్లెక్సీలు తయారు చేస్తే చర్యలు

మున్సిపల్ కమిషనర్ రమేష్

ఇచ్ఛాపురం: ఈ నెల 26 నుంచి ఫ్లెక్సీలు, బ్యానర్ల తయారీపై నిషేధం విధించామని, ఎవరైనా తయారు చేస్తే చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనరు రమేష్ నిర్వాహకులను హెచ్చరించారు. పురపాలక సంఘం పరిధిలో శుభం క్రియేషన్స్, సంతోష్ ప్రింటింగ్, పద్మజ క్రియేషన్స్‌తో కమిషనరు మంగళవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కమిషనరు మాట్లాడుతూ ప్లాస్టిక్‌కు బదులుగా క్లాత్‌తో తయారు చేసిన ఫ్లెక్సీలు వినియోగించవచ్చని అన్నారు. తనిఖీ సమయంలో ఎవరైనా తయారు చేసినట్లు పట్టుబడితే చర్యలు తీవ్రంగా ఉంటాయని, అందుకు పర్యవేక్షణకు టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్లాస్టిక్ ఫ్లెక్సీల తయారీ షాపుల యజమానులు, సిటి లెవల్ టాస్క్‌ఫోర్స్ అధికారులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఉపేంద్రకుమార్ పాల్గొన్నారు.

కూతలు ఎక్కువ... హాల్ట్ తక్కువ



నత్తనడకన సాగుతున్న అండర్ టన్నెల్ పనులు

ప్రజాశక్తి- జి.సిగడాం

మండల కేంద్రానికి కిలో మీటరు దూరంలో ఎస్.పి.ఆర్.పురం వద్ద 1889లో రెండు ట్రాక్‌లు, నాలుగు ప్లాట్ ఫారాలుగా జి.సిగడాం రైల్వే స్టేషన్‌ను ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి ఇప్పటివరకు ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదు. ఈ స్టేషన్‌లో కూతలు ఎక్కువే... గాని ఆగే రైళ్ల సంఖ్య మాత్రం అంకిల్లో లెక్కించవచ్చు. ఇక్కడ మూడు పాసింజర్ల రైళ్ల మాత్రమే నిలుపుదల చేస్తారు. విశాఖ నుంచి వచ్చే గుణుపూర్ ప్యాసింజర్, పూరి నుంచి తిరుపతి ఎక్స్‌ప్రెస్, డిఎంయు మాత్రమే నిలుపుదల చేస్తారు. తిరుపతి ఎక్స్‌ప్రెస్ రైలు మాత్రమే నిలుపుదల చేస్తారు. అదీ ప్రయాణికులకు నిరుపయోగంగా అర్ధరాత్రి ఒంటి గంటకు. ఈ స్టేషన్‌పై ఆధారపడి 42 గ్రామాలు ఉన్నాయి.



రైల్వే గేట్ పడడంతో నిరీక్షిస్తున్న వాహనదారులు

ఇదీ జి.సిగడాం రైల్వేస్టేషన్ దుస్థితి

మండలంలోని ప్రయాణికులు రెండు సూపర్ ఫాస్ట్, ఎక్స్‌ప్రెస్ రైళ్ల నిలుపుదల చేసే విధంగా కృషి చేయాలని రైల్వే అధికారును కోరుతున్నారు. మండల ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి ప్రయాణం చేయాలనుకుంటే అటు విశాఖపట్నం, విజయనగరం, చీపురుపల్లి, ఇటు పొందూరు, ఆమదాలవలస వచ్చి రైలు ఎక్కాల్సిన దుస్థితి.

కనీసం వసతులు కరువు

జి.సిగడాం రైల్వే స్టేషనకు వచ్చిన ప్రయాణికులకు కనీస వసతులు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. ప్రయాణికులు శుభ్రత లేని కుర్చీలపై కూర్చోవాల్సి వస్తోంది. నిరుపయోగంగా ఉన్న చేతి పంపు బోరు. ఈ బోరును చాలా సేపు కొడితే గ్లాసుడు నీరు వస్తుంది. తాగునీటి వసతులు లేవు. అపరిశుభ్రంగా మరుగుదొడ్లు ఉన్నాయి.

మందుబాబుల అడ్డా

రైల్వే స్టేషన్లో ప్లాట్ ఫారంపై ఎక్కడ చూసినా మందు సిసాలే కనిపిస్తాయి. ఎక్కడకక్కడ ఖైనీ, గుట్కా, చెత్తలతో పేరుకుపోయిన దర్శనమిస్తున్నాయి. పరిశుభ్రతకు

ఎక్స్‌ప్రెస్‌లు నిలుపుదల చేయాలి



విజయవాడ, హైదరాబాద్, బెంగళూరు, భువనేశ్వర్ తాతర దూర ప్రాంతాలకు కాంపిటేటివ్ పరీక్షలు వెళ్లుంటాను. మాకు ఇక్కడ ఇంటర్ సిటీ, విశాఖ ఎక్స్‌ప్రెస్, కోణార్క్ గాని సూపర్ ఫాస్ట్ రైలు గాని ఆగేటట్లు చేయాలి. దీంతో విద్యార్థులకు, దూర ప్రాంతాలకు వెళ్లేవారికి సౌకర్యంగా ఉంటుంది.

– పెంట ఈశ్వరరావు, జి.సిగడాం



మౌలిక సదుపాయాలకు నోచుకోని రైల్వే స్టేషన్

మారుపేరుకు ఉన్న మన ఇండియన్ రైల్వే స్టేషన్లయితే... వాటన్నింటికీ భిన్నంగా జి.సిగడాం రైల్వే స్టేషన్ ఉంది.

ఎన్నాళ్లో నిరీక్షణ

ఇ.సిగడాం వద్ద గల రైల్వే గేట్ వద్ద నిరీక్షణ తప్పడం లేదు. ప్రధానమైన రైల్వే లైన్ కావడంతో నిత్యం రైళ్ల రాకపోకలు ఎక్కువగా ఉంటున్నాయి. దీంతో రోజూ అనేక సార్లు రైల్వే గేట్‌ను మూసి వేస్తున్నారు. ఈ విధంగా ఈ గేటు వద్ద రోజూ గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి వాహనదారులది. దీనివల్ల సమయానికి గమ్యానికి చేరుకోలేక అవస్థలు పడుతున్నామని విద్యార్థులు, ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇక్కడ రైల్వే వంతెన పనులు త్వరలగా పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.



ప్లాట్‌ఫారంపై ఉన్న ఉన్న చెత్తా చెదారం

'ఐతమ్' విద్యార్థులకు 'టిసిఎస్' వర్క్‌షాప్

టెక్కలి రూరల్ : ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల ఈసిఈ, సిఎస్ఈ, ఐటి విభాగాల విద్యార్థులకు టిసిఎస్ ఆరెర్జీ విభాగాధికారి హరి నాగార్జున్ 'సమకాలిక సాంకేతికత' అనే అంశంపైమంగళవారం అవగాహనా సదస్సు నిర్వహించారు. ఆంగ్ల భాషపై, పార్యాంశాలపై ఎలా పట్టు సాధించాలన్న విషయాలపై దృష్టి సారించాలన్నారు. ప్రతి విద్యార్థీ ధ్రువపత్రాల కోసం విద్యాభ్యాసం అనే ఆలోచనను విడనాడి ఏదైనా నూతన అంశాన్ని తెలుసుకోడానికి ప్రయత్నించాలన్నారు. ఉద్యోగ అన్వేషణలో భాగంగా వ్యక్తిగత ఇంటర్వ్యూ, గ్రూపు డిస్కషన్లను ఎలా ఎదుర్కోవాలి? అన్న విషయాలను ఆయన వివరించారు. వీటితో పాటు ప్రోగ్రామింగ్ నైపుణ్యతలను ఎలా పెంచుకోవాలి? ఏయే కోర్సులు నేర్చుకోవాలి వంటివాటిపై ఆయన క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. ఐతమ్ డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావు మాట్లాడుతూ ఉద్యోగాలు సాధించాలన్న ఆకాంక్ష ఉన్న విద్యార్థులంతా అపారమైన అనుభవం ఉన్న హరి నాగార్జున్ చెప్పిన అంశాలను ఆకలింపు చేసుకొని వాటిని ఆచరణలో పెట్టాలని చెప్పారు. అనంతరం హరి



ప్రశంసాపత్రం అందజేస్తున్న నాగేశ్వరరావు

నాగార్జున్‌ను నాగేశ్వరరావు సత్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎఎస్.శ్రీనివాసరావు, ఐఐపిసి ఇన్‌ఛార్జి ప్రొఫెసర్ బి.రాజేష్, ప్లేస్‌మెంట్ అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న స్పీకర్ సీతారాం

మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట

శాసనసభ స్పీకర్ సీతారాం

ప్రజాశక్తి- పొందూరు

గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పెద్దపీట వేస్తున్నారని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలోని రూ.73 లక్షలతో కనిమెట్ట పంచాయతీ రామదాసుపురం, రూ.55 లక్షలతో రాపాక పంచాయతీ ఇల్లయ్యగారిపేట గ్రామాల సిసి రోడ్ల నిర్మాణ పనులను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లోనూ రహదారుల నిర్మాణానికి చర్యలు చేపట్టినట్లు వివరించారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా చేసుకుని ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల వ్యవస్థ దేశానికే తలమానికంగా నిలిచిందన్నారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి లోలుగు కాంతారావు, ఎంపిపి ప్రతినిధి కిల్లి నాగేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు పప్పల రమేష్ కుమార్, పిఎసిఎస్ అధ్యక్షులు కొంచాడ రమణమూర్తి, ఎఎంసి అధ్యక్షులు బాడాన సునీల్ కుమార్, సర్పంచ్ ప్రతినిధులు బొడ్డేపల్లి గంగాధర్, కొంచాడ గిరిబాబు, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు గుడ్ల మోహన్ పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న రాజు

బస్సుయాత్ర పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 25న హిందుపురంలో బయలుదేరి వచ్చే నెల 4 నాటికి ఇచ్ఛాపురం చేరుకోనున్న ఎస్ఎఫ్ఐ బస్సుయాత్రను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సిహెచ్.రాజు పిలుపునిచ్చారు. నగరంలోని ఆర్ట్స్ కళాశాలలో బస్సుయాత్ర పోస్టరును మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా సంఘాల ఐక్యతతో నిర్వహించిన బస్సుయాత్రను విజయవంతం చేయాలన్నారు. వచ్చే 4న ఇచ్ఛాపురంలో ముగింపుసభ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ బస్సుయాత్ర ద్వారా విద్యారంగం ఎదుర్కొంటున్న సవాళ్లపై ప్రజలకు వివరించనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు సంతోష్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.



విధులను బహిష్కరించిన న్యాయవాదులు

న్యాయవాదుల విధులు బహిష్కరణ

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

శ్రీకాకుళానికి చెందిన న్యాయవాది పి.అన్నపూర్ణ రాజమండ్రిలో సేవలు అందిస్తోందని, ఆమెపై కొందరు భౌతిక దాడి చేయడాన్ని నిరసిస్తూ ఇచ్ఛాపురం బార్ అసోసియేషన్ ఆధ్వర్యాన న్యాయవాదులు మంగళవారం విధులు బహిష్కరించి, నిరసన తెలిపారు. కక్షిదారులు ఇబ్బంది పడకుండా అత్యవసర కేసులను నిర్వహించారు. న్యాయవాదులకు పోలీసు శాఖ తగిన రక్షణ కల్పించాలని, దాడికి పాల్పడిన వారిని శిక్షించాలని కోరారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి నాగరాజ్ పాత్రో, గిన్ని సీతయ్య, కోశాధికారి ఆర్.దేవరాజ్, ఎన్.రమణయ్య, ఎం.సోమశేఖర్, ఎన్వి ఎస్.రంగారావు, బి.జగ్గారావు, జె.కామేష్, ఎ.నారాయణరావు, ఎస్ఎల్.నారాయణ, ఎ.భైరాగి, ఎ.సత్యనారాయణ, డి.కృష్ణమూర్తి, భీమారావు, ప్రహ్లాద్, మనోజ్‌కుమార్, సామంత్ పాల్గొన్నారు.



కూలీల హాజరును పరిశీలిస్తున్న ఎంపిడిఒ ఉమాసుందరి

'ఉపాధి' పనులు పరిశీలన

నౌపడ: సంతబొమ్మాళి మండలం వడ్డితాండ్ర పంచాయతీలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఎంపిడిఒ ఉమాసుందరి మంగళవారం పరిశీలించారు. సమయ పాలన పాటించాలని, రోజుకు రూ.250 కూలి వచ్చేలా పనిచేయాలని కూలీలకు సూచించారు. కూలీల హాజరును పరిశీలించారు. గ్రామీణ ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.



ప్రశంసాపత్రం అందజేస్తున్న హెచ్ఎం విజయలక్ష్మి

ఇసుకలపాలెం విద్యార్థి ప్రతిభ

సోంపేట: ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ఇసుకలపాలెం ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి అంబటి హేమరాజు ప్రతిభ చాటాడు. అండర్-14 విభాగంలో 4000 రిలే పరుగు పందెంలో ద్వితీయ స్థానంలో నిలిచాడు. మంగళవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో హెచ్ఎం జయలక్ష్మి, పిఇటి మనీషా, ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించారు. జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.



ఒలంపియాడ్ పరీక్షను రాస్తున్న విద్యార్థులు

పోటీతత్వం అలవర్చుకోవాలి

కోటబొమ్మాళి: పోటీ పరీక్షలతో మేధాశక్తితో పాటు, పోటీతత్వం అలవర్చుకోవాలని బ్లూమింగ్ బ్రూడ్స్ పాఠశాల ప్రిన్సిపాల్ డబ్బీరు దుర్గాప్రసాద్ అన్నారు. మంగళవారం స్థానిక పాఠశాలలో కరస్పాడెంట్ నెయ్యిల చంద్రరావు ఆధ్వర్యంలో 1 నుంచి పదో తరగతి విద్యార్థులకు ఢిల్లీకి చెందిన అబ్దుల్ కలాం సెమ్స్ ఒలంపియాడ్ ఫౌండేషన్ నిర్వహించిన నేషనల్ లెవల్ టాలెంట్ టెస్టు నిర్వహించారు. ఈ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు సెకెండ్ లెవల్ పరీక్ష శ్రీకాకుళంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. మూడో దశ విశాఖపట్నంలో జరుగుతుందని, అందులో ఉత్తీర్ణ సాధించిన విద్యార్థులకు ప్రధాన మంత్రితో ధ్రువపత్రం, నగదు బహుమతి, విదేశీ చదువులకు కేంద్ర ప్రభుత్వం పంపిస్తుందన్నారు. ఇటువంటి పరీక్షల వల్ల విద్యార్థుల్లో మేధాశక్తి పెరుగుతుందని చెప్పారు. ఉపాధ్యాయులు ఎన్.చైతన్యసాయిప్రసాద్, ఎస్.రమణమ్మపాల్గొన్నారు.

బాలునికి ఆర్థికసాయం

వజ్రపుకొత్తూరు: మూత్ర సంబంధిత వ్యాధితో బాధపడుతున్న పెంటకోట హనీష్(1)కు యువతరం సేవా సంస్థ సభ్యులు రూ.15వేలు ఆర్థికసాయం అందించారు. పెంటకోట శ్రీనివాసరావు కుమారుడు హనీష్ పుట్టుకతోనే మూత్ర సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న సేవా సంస్థ సభ్యులు పై మొత్తంతో కూడిన చెక్కును అందించారు. ఆర్థిక సాయం అందించిన ఆ సంస్థ సభ్యులకు కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో యువతరం వ్యవస్థాపకులు చింత మురళి, బ్లడ్‌బ్యాంక్ ఇన్‌ఛార్జి బత్తిని రమేష్, కర్ని నారాయణరావు, అఖిల్, బి.సుందరరావు, జి.వెంకటరమణ పాల్గొన్నారు.

సుస్థిర వనరుల సృష్టి 'ఉపాధి' లక్ష్యం

డ్వామా పీడీ చిట్టిరాజు



పనులను పరిశీలిస్తున్న పీడీ చిట్టిరాజు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

గ్రామీణ ప్రాంతాల్లో సుస్థిర వనరులు సృష్టించడమే ఉపాధి హామీ చట్టం అంతిమ లక్ష్యమని జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకుడు జి.వి.చిట్టిరాజు అన్నారు. గార మండలం వాడాడలో చేపడుతున్న ఉపాధి హామీ పనులను మంగళవారం పరిశీలించారు. గ్రామాల్లో పేదరికం తరిమికొట్టడం, ఆర్థిక అసమానతలను రూపుమాపడం, వలసల నివారణ, స్థానికంగానే ఉపాధిని కల్పించడం, వ్యక్తిగత ఆదాయం పెంపొందించే విధంగా పనులు చేపట్టడం వంటివి ఉపాధి ప్రాధాన్యత అంశాలని కూలీలకు వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పది రోజుల పని దినాలు కూలీలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. చేపట్టిన పనులు నాణ్యతతో పాటు పారదర్శకంగా ఉండాలన్నారు. ప్రధానంగా సమయపాలన పాటించాలని, గరిష్ట కూలి పొందడమే లక్ష్యంగా పనులు చేపట్టాలని కూలీలను కోరారు. కార్యక్రమంలో ఎపిఒ సంధ్యారాణి, ఇసి నారాయణుడు, టెక్నికల్ అసిస్టెంట్ నాయుడు పాల్గొన్నారు.

దాతృత్వం విస్తరించాలి

ప్రజాశక్తి- టెక్కలి

సమాజంలో దాతృత్వం విస్తరించాల్సిన అవసరం ఉందని ఎంఇఒ దాసరి నాగభూషణం అన్నారు. తథాగత సంఘ మిత్ర ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మండలంలోని పాతనౌపడా ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం యూనిఫాం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ చైతన్యానికి స్వచ్ఛంద సంస్థలు ముందుకురావాలని కోరారు. కార్యనిర్వాహక ట్రస్టీ పట్నాన చంద్రిక మాట్లాడుతూ సామాజిక పరంగా ప్రజా శ్రేయస్సు కోసం ట్రస్టు పని చేస్తుందని అన్నారు. సర్పంచ్ దల్లి సంధ్యారాణి మాట్లాడుతూ సామాజిక చింతన అవసరం ఉందన్నారు. పాఠశాలలో ఒకటి నుంచి 8వ



విద్యార్థులకు యూనిఫారం అందిస్తున్న ఎంఇఒ

తరగతి చదువుతున్న 130 మంది విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి దల్లి లోకేశ్వరరెడ్డి, మాజీ ఎంపిటిసి పరపటి చిన్నయ్యరెడ్డి, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ ఆవార్డు గ్రహీత దూసి ఆంధ్రా స్టాలిన్, హెచ్ఎం హనుమంతు శివానంద, ట్రస్టు ఎమ్‌డి పట్నాన చంద్రిక సభ్యులు పి.సూరీడు, వెంకటరావు, ఉపాధ్యాయులు కుప్పిలి నగేష్, మారం రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.



పలాస : మాట్లాడుతున్న మంత్రి అప్పలరాజు

లోకేష్‌ను నమ్మే స్థితిలో ప్రజలు లేరు

రాష్ట్ర మత్స్య, పశుసంవర్థకశాఖ మంత్రి అప్పలరాజు

ప్రజాశక్తి- పలాస

రాష్ట్రంలో ఎన్ని ఎత్తుగడలు వేసినా ప్రజలు నమ్మే స్థితిలో లేరని, ఆ విషయం తెలుసుకో లోకేష్ అని రాష్ట్ర మత్స్య, పశుసంవర్థకశాఖ మంత్రి సీదిరి అప్పలరాజు అన్నారు. పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో 21వ వార్డులో మంగళవారం గడప గడపకు వైసిపి ప్రభుత్వం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014లో యువతకు మేలు చేస్తామంటూ యువ నేస్తం అనే పేరుతో చంద్రబాబు రాష్ట్రంలో ఉన్న యువతకు మోసం చేసిన విషయం నారా లోకేష్ ముందు తెలుసుకోవాలన్నారు. చంద్రబాబు అండ్ కో ఎన్ని పగటి వేషాలు వేసినా రాష్ట్రంలో ప్రజలు నమ్మరని ఎద్దేవా చేశారు. వాస్తవాలను ఇంకా ప్రజలు మరచిపోలేదని చెప్పారు. చంద్రబాబు నాయుడు లాగా గెలిచే వరకు ఒక మాట గెలిచాక మరో మాట అనేదే వైసిపి నాయకుడుకి లేదని తెలిపారు. 2014 ఎన్నికల్లో గెలిచేందుకు ఎన్నికల అజెండాను చాంతాడంత చేసి పనులు అమలు జరపడంలో నిర్లక్ష్యం చేసి ప్రజలను మోసం చేసింది చంద్రబాబు కాదా? అని ప్రశ్నించారు. బాబు వస్తే జాబు అని, యువతకు నిరుద్యోగ భృతి అని ఎన్నో ప్రగల్భాలు పలికి చివరకు ఏమి చేశారో నారా లోకేష్ చెప్పాలని అన్నారు. పలాస నియోజకవర్గంలో కనీసం 50 మందికి నిరుద్యోగ భృతి ఇవ్వగలిగారా అని ప్రశ్నించారు. సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి రాష్ట్రంలో ప్రత్యక్షంగా పరోక్షంగా కొన్ని లక్షల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఏకైక నాయకుడు జగన్మోహన్‌రెడ్డి అని అన్నారు. పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీని సర్వతోముఖాభివృద్ధి సాధిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో పలాస మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, వైస్ చైర్మన్లు మీసాల సురేష్‌బాబు, బోర బుజ్జి, వార్డ్ కౌన్సిలర్ పి.ప్రసాద్, ఎఎంసి చైర్మన్ పివి.సతీష్, వివ్ శంకర్ పండా, డబ్బీరు భవాని శంకర్, రాజగోపాల్, తహశీల్దార్ మధుసూదనరావు, యాళ్ల సంతోష్, వైసిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమమే ధ్యేయం

ఆమదాలవలస: ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి అనేక సంక్షేమ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. పురపాలక సంఘ పరిధిలోని ఒకటో వార్డు పరిధిలోని తిమ్మాపురంలో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యాక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ, వార్డు సచివాలయ, వాలంటీర్ల వ్యవస్థలతో సంక్షేమాన్ని ప్రజల గడప గడపకు చేరువ చేసేందుకు నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు. దళారీ వ్యవస్థలకు అతీతంగా పారదర్శక సేవలతో ప్రజలను సాకుతున్నారని గుర్తుచేశారు. కార్యక్రమంలో కమిషనరు కె.అప్పలనాయుడు, తహశీల్దార్ ఎస్.గణపతిరావు, వైసిపి నాయకులు బి.రమేష్‌కుమార్, ఎ.ఉమామహేశ్వరరావు, పి.శ్రీనివాసరావు, బి.చిన్నంనాయుడు ఎస్.కామేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

పోలాకి: ప్రజా సమస్యలు తెలుసుకొని, వాటిని పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. మంగళవారం ఉరజాం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిలుగా పాల్గొన్న ధర్మాన కృష్ణదాస్, పద్మప్రియ దంపతులు ఇంటింటికి వెళ్లి ప్రజాసమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా? లేదా అని అడిగారు. కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, ఎంపిపి ప్రతినిధి ముద్దాడ బైరాగినాయుడు, వైసిపి మండల కన్వీనర్ కణితి కృష్ణారావు, సర్పంచ్ కణితి సత్తిబాబు, రెంటికోట త్రినాథరావు, చింతాడ ఉమా, వైసిపి నాయకులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.




ఉరజాంలో పోస్టర్లను పంపిణీ చేస్తున్న కృష్ణదాస్

దాతృత్వం విస్తరించాలి

ప్రజాశక్తి- టెక్కలి

సమాజంలో దాతృత్వం విస్తరించాల్సిన అవసరం ఉందని ఎంఇఒ దాసరి నాగభూషణం అన్నారు. తథాగత సంఘ మిత్ర ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మండలంలోని పాతనౌపడా ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం యూనిఫాం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ చైతన్యానికి స్వచ్ఛంద సంస్థలు ముందుకురావాలని కోరారు. కార్యనిర్వాహక ట్రస్టీ పట్నాన చంద్రిక మాట్లాడుతూ సామాజిక పరంగా ప్రజా శ్రేయస్సు కోసం ట్రస్టు పని చేస్తుందని అన్నారు. సర్పంచ్ దల్లి సంధ్యారాణి మాట్లాడుతూ సామాజిక చింతన అవసరం ఉందన్నారు. పాఠశాలలో ఒకటి నుంచి 8వ



విద్యార్థులకు యూనిఫారం అందిస్తున్న ఎంఇఒ

తరగతి చదువుతున్న 130 మంది విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి దల్లి లోకేశ్వరరెడ్డి, మాజీ ఎంపిటిసి పరపటి చిన్నయ్యరెడ్డి, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ ఆవార్డు గ్రహీత దూసి ఆంధ్రా స్టాలిన్, హెచ్ఎం హనుమంతు శివానంద, ట్రస్టు ఎమ్‌డి పట్నాన చంద్రిక సభ్యులు పి.సూరీడు, వెంకటరావు, ఉపాధ్యాయులు కుప్పిలి నగేష్, మారం రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

ఆర్ట్స్ సంస్థకు అరుదైన గౌరవం



అవార్డును అందుకుంటున్న శంకరరావు

బూర్జ: మండలంలోని పెద్దపేటలో ఉన్న ఆర్ట్స్ సంస్థకు అరుదైన గౌరవం లభించింది. అనకాపల్లిలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రంలో అంతర్జాతీయ చిరుధాన్యాల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ సంస్థ, నాబార్డు సహకారంతో మన్యం సహజ ఉత్పత్తిదారుల కంపెనీని ఏర్పాటు చేశారు. దీనిద్

ఘనంగా బాలికా దినోత్సవం



లావేరు : మాట్లాడుతున్న అప్పారావు

ప్రజాశక్తి- లావేరు

నేటి సమాజంలో బాలికలు దీనిలో తక్కువ కాదని ఎపి బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు అన్నారు. మండలంలోని తామాడ ఆదర్శ పాఠశాలలో నిర్వహించిన జాతీయ బాలికా దినోత్సవంలో ముక్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఎప్పటికప్పుడు బాలికలు మారాలన్నారు. కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ అధికారి కె.వి.రమణ, పిఒ మల్లేశ్వరరావు, ఐసిడిఎస్ పిఒ ఝాన్సీ, మహిళా మార్గదర్శి శ్రీనివాసరావు, ఎంఇఒ ఎల్.ఈశ్వరరావు, ప్రిన్సిపాల్ జి.డేనియల్ పాల్గొన్నారు.

క్షణికావేశంతో విద్యార్థులు, బాల బాలికలు, యువత బలవరస్మరణలకు పాల్పడి కన్న తల్లిదండ్రులకు క్షోభ మిగిల్చకూడదని గ్రంథాలయాధికారి మురపాక శ్రీనివాసరావు అన్నారు. జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా మురపాక శాఖాగ్రంథాలయంలో బాల బాలికలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు వి.శాంతి, ఉపాధ్యాయులు ఎం.శరత్‌బాబు, ఎస్.వి.ఎస్.ఎల్.పూర్ణిమ పాల్గొన్నారు.

ఆమదాలవలస : గ్రామీణ ప్రాంతాల్లో మహిళా స్వయం శక్తి సంఘ సమావేశాల్లో బాలికల సంక్షేమానికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని వైఎస్ఆర్ క్రాంతి పథం అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ పైడి కూర్మారావు తెలిపారు. పట్టణంలోని మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో మండల సమాఖ్య అధ్యక్షులు తమ్మినేని ధనలక్ష్మి అధ్యక్షతన జాతీయ బాలికా దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మండల సమాఖ్య కార్యదర్శి బొడ్డేపల్లి వేణమ్మ, కోశాధికారి రేణుక, డేటా ఎంట్రీ ఆపరేటర్ జగదీష్ పాల్గొన్నారు.

శ్రీకాకుళం అర్బన్ : బాల బాలికలు చదువుపై శ్రద్ధ చూపాలని, అప్పుడే మంచి భవిష్యత్ సాధ్యమవుతుందని ఇప్పిలి జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు చింతాడ తిరుమలరావు అభిప్రాయపడ్డారు. చైల్డ్‌లైన్ సహకారంతో బెజ్జిపురం యూత్ క్లబ్, సెట్‌శ్రీ భాగస్వామ్యంతో బాలికా దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో బాలవికాస్ కో-ఆర్డినేటర్ మాధవి, సెట్‌శ్రీ మేనేజర్ అప్పలనాయుడు, రమణారావు పాల్గొన్నారు.

రణస్థలం/రూరల్ : బాలికలు ఉజ్వల భవిష్యత్‌కు పునాదులు వేసుకోవాలని లంకపేట ప్రధానోపాధ్యాయులు బి.జయదేవి అన్నారు. యూత్ క్లబ్ బెజ్జిపురం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యాన ఇండియా లిటరసీ ప్రాజెక్టు సహకారంతో బాలికల దినోత్సవం సందర్భంగా వక్తృత్వ పోటీలు నిర్వహించారు.

అనంతరం విజేతలకు బహుమతులు అందేశారు. ఆడుతూ, పాడుతూ ఆడ పిల్లలు బాగా చదువుకుని వారి ఉజ్వల భవిష్యత్‌కు పునాదులు వేసుకోవాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమం కమ్యూనిటీ ఆర్గనైజర్ ఎ.రమణమూర్తి, చైల్డ్‌లైన్ టీమ్ మెంబర్ డి.మౌనిక, పి.సాయిలక్ష్మి పాల్గొన్నారు.

బూర్జ : మండలంలోని పాలవలస జడ్‌పిహెచ్‌ఎస్ స్కూల్‌లో నిర్వహించిన జాతీయ బాలికల దినోత్సవం కార్యక్రమంలో చైల్డ్‌లైన్ నోడల్ అధికారి ఎం.సింహాచలం, హెచ్ఎం వై.మాలతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జి.సిగడాం : బాలికల దినోత్సవం సందర్భంగా కెజిబివిలో ప్రిన్సిపాల్ డి.ఉషారత్నకుమారి బాలికలతో నృత్యాలు చేయించారు.

టెక్కలి: సమాజంలో అసమానతలు తొలగి, బాలికల్లో చైతన్యం రావాలని టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ తెంబురు గోవిందమ్మ ఆన్నారు. స్థానిక మహాత్మా జ్యోతీబాపూలే గురుకుల పాఠశాల ఆవరణలో మంగళవారం జాతీయ బాలికా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంపై అవగాహన పెంచుకుని, ఇంకా చైతన్యం కావాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం బేగం, శిరీష, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పలాస : మండలంలోని బ్రాహ్మణతర్ల జెడ్‌పి ఉన్నత పాఠశాలలో జాతీయ బాలికా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. బేటీ బచావో.. బేటీ పడావో అనే నినాదంతో గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. హెచ్ఎం కొర్ల వైకుంఠరావు, ఉపాధ్యాయులు కొయ్యల శ్రీనివాసరావు, జనార్ధనరావు, పద్మ, శివప్రసాద్, యామిని, భీమశంకర్, అరుణకుమారి, కృష్ణవేణి, చిన్నారావు, లక్ష్మీబాయి, రాజేశ్వరి, విష్ణు, ఆచారి, మోహనరావు, రవితేజే, కోటేశ్వరరావు, తులసీరాణి, సునీల్, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారి రమ్య

కేన్సర్‌పై అవగాహన అవసరం

ప్రజాశక్తి- బూర్జ

కేన్సర్‌పై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని గుత్తావల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఎ.రమ్య సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో మంగళవారం కేన్సర్ వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మానవ శరీరంలో ఏ భాగానికైనా కేన్సర్ వ్యాధి సోకే అవకాశం ఉందన్నారు. వ్యాధి సోకని వ్యక్తి వెంటనే వైద్యులను సంప్రదించి వ్యాధి తొలి దశలో చికిత్స పొందినట్లయితే పూర్వ ఆరోగ్యం పొందే అవకాశం ఉందన్నారు పోషక ఆహారాన్ని స్వీకరించి నిరంతరం వ్యాయామం చేయాలన్నారు. కార్యక్రమంలో పి.రోజా, ఎంపిహెచ్ఇ నూకనాయుడు, హెల్త్ అసిస్టెంట్ మజ్జి వెంకటప్పలనాయుడు, ఆరిక విక్రమ్, హెల్త్ సూపర్‌వైజర్ సూర్యనారాయణ, పద్మావతి, జెడ్‌పిహెచ్ఎస్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సాయికుమార్

మెరుగైన వైద్యం అందించాలి

ప్రజాశక్తి- రణస్థలం రూరల్

రోగులకు మెరుగైన వైద్యం అందించాలని ఎంపిపి పిన్నింటి రజని, ప్రతినిధి సాయికుమార్ అన్నారు. మండలంలోని పాతర్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర అభివృద్ధి సంఘ సమావేశం మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని వ్యాధులకు సంబంధించిన మందులు అందుబాటులో ఉండాలన్నారు. పాము కాటు, కుక్క కాటు తదితర విష జంతువులకు సంబంధించిన ఇంజిక్షన్లు తప్పనిసరిగా ఉండాలని వైద్యులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ వి.ధనుంజయరావు, ఆస్పత్రి కమిటీ కన్వీనర్ డాక్టర్ ఎల్.గిరిబాబు, కమిటీ మెంబర్లు డాక్టర్ బి.కృష్ణచైతన్య, గొర్లె రాధాకృష్ణ, డి.ఎర్రమ్మ పాల్గొన్నారు.

సకాలంలో సాగునీరు అందించాలి

ప్రజాశక్తి- రణస్థలం

తోటపల్లి కాలువ నీటిని సకాలంలో రైతులు అందించాలని ఎచ్చెర్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, ఉత్తరాంధ్ర టిడిపి శిక్షణా తరగతుల మాజీ డైరెక్టర్ కలిశెట్టి అప్పలనాయుడు కోరారు. విజయనగరం జిల్లా రాజాంలో తోటపల్లి కాలువ సంబంధిత కార్యాలయంలో మంగళవారం అధికారులను కలిసి మాట్లాడారు. ఎచ్చెర్ల నియోజకవర్గం పరిధిలోని రైతులకు తోటపల్లి కాలువ నీటిని ఈ రబీ సీజన్‌లో అందించాలని కోరారు. అలాగే కాలువ జంగిల్ క్లియరెన్స్ పనులను చేపట్టాలన్నారు. వీటికి అనుసంధానమైన పిల్ల కాలువల పనులు అర్ధాంతరంగా ఆగిపోయాయని, వాటిని కొనసాగించాలని విన్నవించారు. తోటపల్లి కాలువకు ఉన్న శివారు భూములకు సాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సమస్యపై అధికారులు సానుకూలంగా స్పందిస్తూ రబీ సీజన్‌కు సాగునీరు విడుదల చేయడానికి చర్యలు చేపడతామని హామీనిచ్చారు.



అధికారులతో మాట్లాడుతున్న అప్పలనాయుడు

విద్యార్థుల్లో చైతన్యం తేవాలి

టెక్కలి: మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థుల్లో సాంకేతిక విజ్ఞానం మరింతగా పెంపొందించేందుకు చైతన్యం తీసుకురావాల్సిన ఆవసరం ఉందని ఆదిత్యా ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ వి.వి.నాగేశ్వరరావు అన్నారు. నిరుద్యోగ పోరాట సమితి ఆధ్వర్యంలో ముద్రించిన జెఇఇ మెయిన్స్, నీట్, ఎంసెట్, మోడల్ పేపర్లని మంగళవారం టెక్కలిలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నమూనా పరీక్షల వల్ల విద్యార్థుల్లో భయాన్ని పోగొట్టవచ్చని ఆన్నారు. కార్యక్రమంలో తలసముద్రం సూర్యం, కళాశాల అధ్యాపకులు విష్ణుమూర్తి, మన్మథరావు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఆశాలకు నియామక పత్రాలు అందిస్తున్న విజయ

నియామక పత్రాలు అందజేత

సోంపేట: మండలంలో కొత్తగా నియమితులైన ఆశా వర్కర్లకు జెడ్‌పి చైర్‌పర్సన్ పిరియా విజయ మంగళవారం నియామక పత్రాలను అందజేశారు. మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో వాటిని అందించారు. ఈ సందర్భంగా జెడ్‌పి చైర్‌పర్సన్ మాట్లాడుతూ విధి నిర్వహణలో అలసత్వం లేకుండా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపిపి డాక్టర్ ఎన్.దాసు, సర్పంచ్ నగిరి ప్రభావతి, నాయకులు మడ్డు రాజారావు, రౌతు విశ్వనాథం, ఎన్.భాస్కరరావు, పి.కామేష్, ఎంపిడిఒ బి.వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

ఐఎఎల్ కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్, బార్ అసోసియేషన్ కార్యదర్శి నాగరాజ్ పాత్రో ఆధ్వర్యాన ఐఎఎల్ కేలండర్‌ను బార్ అసోసియేషన్ కార్యాలయంలో మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో అధ్యక్షులు గిన్ని సీతయ్య, కోశాధికారి ఆర్.దేవరాజ్, ఎన్.రమణయ్య, ఎం.సోమశేఖర్, ఎస్‌వివిఎస్.రంగారావు, ఎస్ఎల్.నారాయణ, ఎ.భైరాగి, డి.కృష్ణమూర్తి, ప్రహ్లాద్, మనోజ్‌కుమార్, సామంత్, తదితరులు పాల్గొన్నారు.

కేసుల పరిష్కారానికి చొరవ

మాట్లాడుతున్న సన్యాసినాయుడు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

జిల్లాలో వచ్చే నెలలో 11న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ ద్వారా బ్యాంకు కేసులు చిట్ ఫండ్, బిఎస్ఎన్ఎల్ వంటి కేసులు పరిష్కరించుకోవాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి ఆర్.సన్యాసినాయుడు అన్నారు. లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యాలయంలో బ్యాంకర్లు, బిఎస్ఎన్ఎల్, చిట్‌ఫండ్ కంపెనీల ప్రతినిధులతో సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్ ద్వారా ఎక్కువ కేసులు రాజీ కుదుర్చుకుని శాశ్వత పరిష్కారం పొందాలన్నారు. సమావేశంలో ఎపి గ్రామీణ వికాస్, యుకో, యూనియన్, ఇండియా ఇండస్‌ఇండ్, కరూర్ వైశ్యా బ్యాంకుల మేనేజర్లు, మార్గదర్శి, కపిల్, శ్రీరామ్ చిట్ ఫండ్స్ సంస్థల ప్రతినిధులు, బిఎస్ఎన్ఎల్ అధికారులు పాల్గొన్నారు.

ప్రజలకు నచ్చని ఏ పని ప్రభుత్వం చేయదు

ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్

ప్రజాశక్తి- కోటబొమ్మాళి

ప్రజలకు నచ్చని, ఇబ్బంది కలిగిన ఏ పనినీ రాష్ట్ర ప్రభుత్వం చేయదని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం తన ఛాంబరులో పట్టుపురం పంచాయతీ కొండపేట గ్రామానికి చెందిన 25 మందికి ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దువ్వాడ మాట్లాడుతూ పట్టుపురం సర్పంచ్ సింహాచలం కోరిక మేరకు కలెక్టర్‌తో మాట్లాడి జగనన్న ఇళ్ల స్థలాలను అనువుగా ఉన్న చోట ఇచ్చామని చెప్పారు. లబ్ధిదారులు ఇళ్లు నిర్మించుకునేందుకు



ఇళ్ల పట్టాలను అందజేస్తున్న దువ్వాడ శ్రీనివాస్

అన్ని వసతులు కల్పించాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిటిసి బొడ్డు చెంచులు, విఆర్ఒ, ప్రతినిధులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య ఉండకూడదు

కోటబొమ్మాళి: వస్తున్న వేసవికాలంలో ప్రజలకు తాగునీటి కష్టం ఉండకూడదని చీపుర్లపాడు సర్పంచ్ ప్రతినిధి నేతింటి అప్పలస్వామి అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో ఎక్కడైన మంచినీటి బోర్లు, బావులు మరమ్మతులకు గురైతే వెంటనే బాగుచేయాలని తెలిపారు. ఊడికలపాడు గ్రామంలో పాడైన మంచినీటి బోరును వెంటనే



మంచినీటి బోరును బాగు చేయిస్తున్న అప్పలస్వామి

బాగుచేసి ప్రజలకు తాగునీటిని అందజేశారు.

సర్పంచ్ పరామర్శ

ప్రజాశక్తి- సోంపేట

బారువ ఎంపిటిసి మద్ది సునీత జారిపడటంతో గాయపడ్డారు. శ్రీకాకుళంలోని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆమెను పలాసపురం సర్పంచ్ తడక జోగారావు మంగళవారం పరామర్శించారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన బారువ గ్రామానికి చెందిన నెయ్యల నరసింహులను పరామర్శించారు. వారిద్దరికీ మెరుగైన చికిత్స అందించాలని వైద్యులను కోరారు.